

# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఏపీ

**రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్‌గా ఏపీ నిలవబోతోంది**

**మైనింగ్ మాత్రమే కాకుండా వాల్యూ యాడెడ్ చైన్ అభివృద్ధి చేయాలి**

**బీచ్ శాండ్ మినరల్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం**

**రేర్ ఎర్త్ మినరల్స్ వర్క్‌షాపులో మంత్రి మంత్రి కొల్లు రవీంద్ర**

**రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను వెలికితీసి యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు..**



**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** నోవాటెల్ హోటల్ లో ఏపీఎండీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీచ్ సాండ్ ఖనిజాల నుంచి టైటానియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ , శాశ్వత అయస్కాంతాలు -- ఆంధ్రప్రదేశ్‌లో దేశీయ విలువ పెంపు గొలుసుల నిర్మాణం: అవకాశాలు అనే అంశంపై నిర్వహించిన వర్క్ షాప్ లో రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని మాట్లాడుతూ.... రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి 'బీచ్ సాండ్ మినరల్స్' కీలకమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయమన్నారు.. రాష్ట్రాన్ని 'రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్'గా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోందన్నారు. ఖనిజాల వెలికితీత నుండి తయారీ హబ్‌గా ఏపీ రూపాంతరం చెంది 'స్వర్ణాంధ్రప్రదేశ్' దిశగా అడుగులు వేస్తుందన్నారు.. శ్రీకాకుళం నుండి మచిలీపట్నం వరకు విస్తరించి ఉన్న విస్తారమైన తీరప్రాంతం ఖనిజ సంపదతో సమృద్ధిగా ఉందన్నారు. ముఖ్యంగా బీచ్ సాండ్ ఖనిజాలు కేవలం ఆదాయ వనరులు మాత్రమే కాకుండా క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ), ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, రక్షణ రంగాలకు వ్యూహాత్మక వనరులుగా మారాయని పేర్కొన్నారు. తన నియోజకవర్గం మచిలీపట్నంలో కూడా ఈ ఖనిజ నిక్షేపాలు గణనీయంగా ఉన్నాయని వెల్లడించారు. గతంలో గనుల రంగం ఎదుర్కొన్న సవాళ్లను అధిగమిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పారదర్శకతను పునరుద్ధరించి సామర్థ్యాన్ని పెంచేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. మైనింగ్‌ను కేవలం ఆదాయ వనరుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వృద్ధిని నడిపించే ఇంజన్‌గా ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఖనిజ బ్లాకుల వేలాలను వేగవంతం చేయడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై దృష్టి పెట్టడం, సాంకేతికత ఆధారంగా పారదర్శకత పెంపు వంటి చర్యలు చేపట్టామన్నారు. ఇటీవలి ఫోర్బ్స్ నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా పెట్టుబడులలో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు రావడం రాష్ట్రంపై పెట్టుబడిదారుల నమ్మకానికి నిదర్శనమన్నారు.


వివరాలు 5 లో..


# డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్...ఎన్టీఆర్ జిల్లా



**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** సాయంత్రం కలెక్టర్ కార్యాలయం , PGRS హాల్‌లో ఎన్టీఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్ వినియోగదారులు మందులు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, యాంటీ బయోటిక్స్ సరైన వినియోగం మరియు నాణ్యమైన జనరిక్ ఔషధాల ప్రోత్సాహం గురించి రూపొందించిన అవగాహన పోస్టర్లను విడుదల చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో మందుల వినియోగంపై సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. ముఖ్యంగా యాంటీబయోటిక్స్‌ను వైద్యుల సూచన లేకుండా వినియోగించడం వలన యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోస్టర్లలో లైసెన్సు కలిగిన మెడికల్ షాపుల నుండే మందులు కొనుగోలు చేయడం, తప్పనిసరిగా బిల్ తీసుకోవడం, మందుల గడువు తేదీ (ఎక్స్‌పైరీ డేట్) పరిశీలించడం, స్వయంగా మందులు వాడకూడదని, వైద్యులు సూచించిన విధంగా పూర్తిగా కోర్సు పూర్తి చేయాలని సూచనలు ఇవ్వబడ్డాయి. ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీబయోటిక్స్ అమ్మకాన్ని నిరోధించడం పై ప్రత్యేక దృష్టి సారించ బడింది. అలాగే, నాణ్యత, భద్రత మరియు ప్రభావిత్వ ప్రమాణాలు పాటించే జనరిక్ ఔషధాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, తక్కువ ఖర్చుతో సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉంటుందని పోస్టర్ల ద్వారా తెలియజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు సమగ్ర అవగాహనతో మందులు వినియోగించే దుకు ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ వి. రామమూర్తి డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు కె.వి. భూపేష్, బి. గోపాల కృష్ణ పాల్గొన్నారు. అలాగే ఎన్టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి డి.వి.ఆర్. సాయికుమార్ ఉపాధ్యక్షులు కె. సోమేశ్వరరావు హాజరై ఈ అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రమానుగత తనిఖీలు చేపట్టి, చట్టబద్ధ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఈనెల 28న గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి...**

**జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ**



**మచిలీపట్నం ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.28.02.2026 శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు లో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ,ఐఏఎస్ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, టెస్ట్2బిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్షియల్ కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటోమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిఐఈఎల్, ఇన్నోవ్సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటీఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్ .వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని


వివరాలు 2 లో..

# ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ నేత తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 25 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలం గుండబోయిన పాలెం గ్రామంలో సాలగ్రామ శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో జగ్గయ్య పేట నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న తన్నీరు నాగేశ్వ రరావు ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఇ వి జగన్నాథ రావు దంపతులు గ్రామ పార్టీ అధ్యక్షులు అంగడాల సత్యనారాయణ మండల రైతు విభాగ అధ్యక్షులు గూడపాటి శేషగిరిరావు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్న మాల శామ్యూల్, మండల బీసీ సెల్ కార్యదర్శి జంగాల వెంకటేశ్వర్లు తదితర నేతలు పాల్గొన్నారు.

**వివాహ వేడుకలలో పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు**

పెనుగంచిప్రోలు మండలం కంటమనేని కన్వెన్షన్ హాల్లో పణి తి శ్రీ లక్ష్మి– రాంబాబు (లేటు) ల కుమారుడు గోపీచంద్ వివాహ వేడుకలకు హాజరైన తన్నీరు నాగేశ్వరరావు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు ఉ ట్ల నాగమణి నాగేశ్వరరావు, మండవ శ్రీనివాసగౌడ్ ,కన్నమాల శామ్యూల్ , డేరంగుల శ్రీనివాసరావు నల్లబోతు వెంకటేష్ చింతమల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సజావుగా ఇంటర్ పరీక్షలు

## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23వ తేదీన ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయి. పరీక్షల మొదటి రోజు నుంచే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని, ఉత్సాహంగా పరీక్షలు రాస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చినట్లు అధి కారులు తెలిపారు. ఎటువంటి అవాంఛ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు.

ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతా వరణంలో, నిబంధనల మేరకు జరుగుతు న్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ



కెమెరాల పనితీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్వి జిలేటర్ల విధుల నిర్వహణ తదితర అం శాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవం తంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరి శీలించారు.

పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యార్థు లకు తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందు బాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడిం చారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహిం చాలని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా అధి కారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు పరీక్షల నిర్వ హణను పర్యవేక్షిస్తూ సజావుగా జరిగేలా చూస్తున్నారు.

# జిల్లా అభివృద్ధి : పార్టీ విస్తరణే లక్ష్యం గద్దె అనురాధ, కేశినేని చిన్ని



విజయవాడ రూరల్ ఫిబ్రవరి 25 ( మనం న్యూస్) జిల్లా అభివృద్ధి -- పార్టీ విస్తరణే మా ప్రధాన లక్ష్యం" అని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, ఎంపీ కేశినేని చిన్నిలు స్పష్టం చేశారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గొల్లపూడిలో నిర్మాణం చేయనున్న ఎన్టీఆర్ జిల్లా నూతన టీడీపీ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఉదయం గద్దె అనురాధ, కేశినేని చిన్నిల సమక్షంలో నాయకులు పరిశీలించారు. త్వరలో శు భముహూర్తంలో భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. స్థలాన్ని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, భవన రూపకల్పన, విభాగాల వారీ కార్యాలయ గదులు, సమావేశ మందిరం, మీడియా సెంటర్, శిక్షణ హాల్, డిజిటల్ కమ్యూ నికేషన్ విభాగం, కార్యకర్తల కోసం ప్రత్యేక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆధునిక సాంకేతిక వసతులతో, పారదర్శకతకు ప్రతీకగా నిలిచే విధంగా కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించారు

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం కేవలం భవనం మాత్రమే కాకుండా–పార్టీ కార్యకలాపాలకు శక్తివంతమైన కేంద్రంగా, కార్యకర్తలకు మార్గదర్శక వేదికగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయ కేంద్రముగా నిలిచేల నిర్మాణం చేస్తామన్నారు. జిల్లా నడిబొడ్డున కార్యాలయం ఉండటం వల్ల అన్ని నియోజకవర్గాల ప్రజలకు, నాయకులకు సులభంగా చేరుకునే అవకాశ ముంటుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ, ప్రజల అభిప్రాయాల సేకరణ, సమస్యలపై సమర్థవంతమైన స్పందనకు ఈ కార్యాలయం కేంద్రబిందువుగా పనిచేస్తుందని తెలిపారు.

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గద్దె అనురాధ నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత ప్రతిష్టను సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం, పరిపాలనా దక్షత, ప్రజలతో ఉన్న అనుబంధం ఆమెకు బలమని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే నాయకత్వ లక్షణాలు ఆమెకు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ విస్తరణ, యువతకు బాధ్యతల అప్పగింత, మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం చేయడం, సోషల్ మీడియా మరియు డిజిటల్ వేదికల ద్వారా ప్రజలతో నిరంతర సంబంధాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టి బాబు, గొల్లపూడి టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద, రాష్ట్ర వాణిజ్య ఉపాధ్యక్షులు గూడపాటి పద్మశేఖర్ , విజయవాడ మార్కెట్ చైర్మన్ నర్రా వాసు, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీను నాయక్, టిడిపి నాయకులు బొర్రా తిరుపతిరావు టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతోపాటు పలువురు జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# పలు వేడుకలలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 25 మనం న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను బుధవారం పలు వేడుకలలో పాల్గొన్నారు. జగ్గయ్యపేట ఆటోనగర్ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ లో షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన గజ్జల నరసింహారావు కుమారిని వివాహ వేడుకల్లో పాల్గొన్న సామినేని ఉదయభాను నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టణంలోని సత్యనారాయణ పురం లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో కొమరాల సతీష్ కుమార్తె పుష్పాలంకరణ మరియు కుమారుని పంచల వేడుకలలో పాల్గొన్న సామినేని ఉదయభాను చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వేడుకలలో యువ నేత సామినేని ప్రశాంత బాబు పలువురు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి బస్తిపాటి నాగరాజు

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజుగురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దావెంకన్నతో కలిసి ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎంపి కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపి బస్తిపాటి నాగరాజు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సన్మానించి కొండపల్లి బొమ్మ బహు కరించారు. . అనంతరం వీరంతా కాసేపు మార్చిలో జరగబోయే పార్లమెంట్ సమా వేశాల్లో చర్చించాల్సిన అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడుకున్నారు.



# పాలిటెక్నిక్ కళాశాల నందు జాబ్ మేళా

మొదటి పేజీ తరువాయి

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డి ర్. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్(మెకానికల్, సివిల్)పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/ వెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, PAN మరియు సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9676708041, 9494005725 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



# ప్రభుత్వ అధికారుల పనితీరును వెంటనే అందజేయాలి





**మచిలీపట్నం ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో కీలక పనితీరు సూచికల(కే.పి.ఐ) పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబంధించిన కీలక పనితీరు సూచికలు సిద్ధం చేసి వెంటనే అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఒక గూగుల్ స్ప్రెడ్ షీట్ తయారు చేశామని, అందులో వారి వివరాలను పొందుపరచాలన్నారు . ఇదే చివరిసారిగా నివేదిక అడుగుతున్నామని ఇకపై ఎలాంటి మార్పులు చేర్పులు ఉండవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నర్సింహులు, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, సి పి ఓ ఉమాదేవి, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు, డి ఈ ఓ సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఉద్యాన అధికారి జే జ్యోతి, జిజిహెచ్ పర్యవేక్షకులు శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న తిరువూరు వైసిపి నాయకులు

### పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** తిరువూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరు పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రామడుగు రామకోట చారి (ఆర్.ఆర్.కె. చారి), గీతం స్కూల్ కరస్పాండెంట్ గీతమ్స్ చారి ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, బిసి సెల్ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు, టిడిపి నాయకులు మాదల హరిచరణ్ (కిట్టు), మోదుగ వెంకటేశ్వరరావు, యంద్రాతి కిరణ్, తూళ్లురి అనిల్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, చిన్న జమలయ్య, షేక్ హుస్సేన్, షేక్ ఉమర్, కందిమళ్ల సాయి సునీల్, టిడిపి మహిళ నాయకులు మాధవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి తీర్థం పుచ్చుకున్న తిరువూరు వైసిపి నాయకులు

పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** తిరువూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తిరువూరు పట్టణానికి చెందిన వైసిపి రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి రామడుగు రామకోట చారి (ఆర్.ఆర్.కె. చారి), గీతం స్కూల్ కరస్పాండెంట్ గీతమ్స్ చారి ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు టిడిపి టౌన్ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు, బిసి సెల్ నాయకులు కందిమళ్ల శేషగిరిరావు, టిడిపి నాయకులు మాదల హరిచరణ్ (కిట్టు), మోదుగ వెంకటేశ్వరరావు, యంద్రాతి కిరణ్, తూళ్లురి అనిల్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, చిన్న జమలయ్య, షేక్ హుస్సేన్, షేక్ ఉమర్, కందిమళ్ల సాయి సునీల్, టిడిపి మహిళ నాయకులు మాధవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### అందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలి: హెచ్.బి.కాలనీ నూరే ఇలాహీ మసీద్ లో ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో ఇఫ్తార్ విందు

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** పండుగలు పరమత సహనానికి ప్రతీకలని, ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శనమని, రంజాన్ మాసంలో చేసే ఉపవాస దీక్షలు క్రమశిక్షణ, ఆత్మ పరిశీలన, సహనం వంటి విలువలను పెంపొందిస్తాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.

పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ హెచ్.బి. కాలనీలోని అనన్య అపార్ట్‌మెంట్స్ పక్కన ఉన్న నూరే ఇలాహీ మసీదులో ఎంపీ కేశినేని శివనాథ్ సహకారంతో 43వ డివిజన్ అధ్యక్షుడు మొరబోయిన రాంబాబు, డివిజన్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలని, శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణం



నెలకొనాలని ప్రార్థించారు. ప్రార్థన అనంతరం ముస్లిం సోదరులతో కలిసి పండ్లు తిన్నారు. ఆ తర్వాత బుధవారం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు ఎంపీ కేశినేని శివనాథ్ ఇఫ్తార్ విందు స్వయంగా వడ్డించారు.

అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా నూరే ఇలాహీ మసీద్ లో నమాజ్ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొనటం ఎంతో ఆనందంగా వుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, ఉమ్మడి కృష్ణా జిల్లాల గ్రంథాలయ చైర్మన్ ఎమ్.ఎస్.బేగ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తో కలిసి మసీద్ పెద్దలతో మాట్లాడి తెలుసుకున్న చిన్న చిన్న సమస్యలను రంజాన్ పండుగ తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు. విజయవాడ నగరం చాలా గొప్ప విశిష్టత వున్న నగరం ..ఇక్కడున్న అన్ని పండుగలు కులమతాలకు అతీతంగా అందరూ కలిసి చేసుకుంటారని తెలిపారు. ఈ నగర అభివృద్ధి ముస్లిం పాత్ర మరవలేమంటూ వారికి అండగా వుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయాలు చైర్మన్ ఎమ్మెస్ బేగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పతావుల్లా, 43వ డివిజన్ అధ్యక్షులు మోర బోయిన రాంబాబు, 43వ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అహ్మద్,మైనారిటీ నాయకులు షేక్ ఖాదర్. షేక్ షాబుద్దీన్ పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఎండి ఆన్సర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ కరిముల్లా 54వ డివిజన్ అధ్యక్షులు అజీజ్, 55 వ డివిజన్ అధ్యక్షులు ఎండి జాహిద్ , 42 డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి నజీబ్, 43 డివిజన్ ముస్లిం మత పెద్దలు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఆపన్నహస్తమే జీవితానికి ఆశాకిరణం..

### – దివ్యాంగుని సంకల్పానికి కలెక్టర్ లక్ష్మీశ భరోసా!

**జయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** ప్రతికూల పరిస్థితులు మనిషిని వెనక్కి నెట్టవచ్చు! కానీ, ధైర్యం, పట్టుదల ఉంటే అదే పరిస్థితులు విజయానికి పునాది కావచ్చు అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనం విజయవాడ బోస్‌నగర్ కండ్రికకు చెందిన ఎం. మల్లికార్జున నాయుడుస్వామి. దివ్యాంగుడైనప్పటికీ జీవితంపై నమ్మకం కోల్పోకుండా స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నారు. చిన్న స్టీల్ దుకాణం ప్రారంభించి, కష్టపడి పనిచేస్తూ బతుకు బండిని లాగిస్తున్నారు. ప్రతిరోజు తన శారీరక ఇబ్బందులను జయిస్తూ కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఆత్మగౌరవంతో జీవించాలనే ఆయన తపన చుట్టుపక్కల వారికి స్ఫూర్తిగా నిలుస్తోంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించి, స్థిరమైన ఆదాయ వనరుగా మార్చుకోవాలనే లక్ష్యంతో రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశను కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో తీసుకున్న ముద్రా రుణాన్ని పూర్తిగా చెల్లించానని, ప్రస్తుతం ఎలాంటి బకాయిలు లేవని వివరించారు. బ్యాంకు రుణం అందితే తన దుకాణాన్ని అభివృద్ధి చేసి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. మల్లికార్జున నాయుడు చూపిస్తున్న ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి పట్ల ఉన్న నిబద్ధతను అభినందించారు. “జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే మీ సంకల్పం అభినందనీయం. అవసరమైన విధంగా చేయూత అందించేలా చర్యలు తీసుకుంటాం” అని భరోసా ఇచ్చారు. సమాజంలో అవకాశాల కోసం ఎదురు చూడకుండా, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలనే సందేశాన్ని మల్లికార్జున నాయుడుస్వామి జీవితం ఇస్తోంది. ఆపన్నహస్తం అందితే ఆయన కలలు కచ్చితంగా నిజమవుతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# సూర్యఘర్‌తో సేవ్ ఎనర్జీ.. సేవ్ మనీ

### – పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** ఇంధనాన్ని వృధా చేస్తే డబ్బును వృధా చేసినట్లేనని.. ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరిగి సేవ్ ఎనర్జీ – సేవ్ మనీ నినాదాన్ని సరైన విధంగా అర్థం చేసుకుంటూ ఇంధన పొదుపును పాటించాలని, అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. పీఎం సూర్యఘర్ ద్వారా రాయితీతో ఏర్పాటు చేసుకున్న సౌర విద్యుదుత్పత్తి వ్యవస్థ ద్వారా వినియోగించుకోగా అదనంగా ఉత్పత్తి చేసిన విద్యుత్‌కు ప్రభుత్వం నుంచి తిరిగి డబ్బు పొందేందుకు వీలుందన్నారు. ఇంధన పొదుపును ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని.. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# రూ. 583 కోట్ల చెల్లింపుతో నమ్మకాన్ని నొక్కిచెప్పిన ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్

IDFC FIRST Bank

**గాంధీనగర్ ఫిబ్రవరి 25 మనం న్యూస్:** చండీగఢ్‌లోని తమ శాఖలలో ఒకదానిలో హర్యానా ప్రభుత్వ విభాగాలకు చెందిన కొన్ని ఖాతాలకు సంబంధించిన సంఘటనలకు సంబంధించి ఇటీవల వెల్లడించిన విషయాలను సూచిస్తూ చేపట్టిన చర్యలను గురించి ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ప్రస్తావించింది. నకిలీ పత్రాలు, చెల్లింపు సూచనలను క్లియర్ చేయడంలో బ్రాంచ్‌లోని కొంతమంది ఉద్యోగులు మోసపూరితంగా వ్యవహరించారని, బహుశా బాహ్య పార్టీలతో కుమ్మక్కై ఉండవచ్చని ప్రాథమిక పరిశోధనలు సూచి స్తున్నాయి. ఈ అంశం ప్రస్తుతం సంబంధిత అధికారుల దర్యాప్తులో ఉంది. దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, హర్యానా ప్రభుత్వ సంబంధిత విభాగాలు క్లెయిమ్ చేసిన రూ. 583 కోట్ల విలువైన అసలు, వడ్డీని బ్యాంక్ వెంటనే 100 శాతం చెల్లించింది. ఏవైనా తదుపరి క్లెయిమ్‌లు లేదా సవరణలను బట్టి తుది మొత్తం మారవచ్చు. ఈ అంశాన్ని పరిష్కరించడంలో బ్యాంక్ సూత్రప్రాయమైన విధానం, సత్వర చర్య, వృత్తిపరమైన ప్రవర్తనకు హర్యానా ప్రభుత్వంలోని సంబంధిత విభాగాలు కృతజ్ఞతలు తెలిపి, ప్రశంసించాయి. హర్యానా ప్రభుత్వం, చట్ట అమలు సంస్థల పూర్తి మద్దతుతో ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ మోసానికి పాల్పడినవారిపై పోరాడి వారిని న్యాయ స్థానాల ముందు నిలబెట్టడానికి ధృడంగా నిశ్చయించుకుంది.

## నూతనంగా నిర్మించిన రహదారులు ఎలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజాస్పందన తెలుసుకున్నారు



**మచిలీపట్నం ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** బుధవారం జిల్లా కలెక్టర్ కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉప్పలూరు నుండి మద్దూరు వం-కు 3.50 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేసిన 4.2 కిలోమీటర్ల బి.టి. రహదారిని పరిశీలించి రహదారి ఎలా ఉంది గతంలో ఎలా ఉంది సరిగా నిర్మించారా లేదా ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని చుట్టుపక్కల గల ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో సరైన రహదారి లేక 12 సంవత్సరాలుగా ఇబ్బందులు పడేవారమని, ప్రస్తుతం నూతన రహదారి నిర్మాణం వలన ప్రజలకు చాలా ప్రయోజనం చేకూరిందని, రహదారి చాలా బాగుందని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కంకిపాడు. కేసరపల్లి రహదారి మార్గంలో 8 లక్షల రూపాయల వ్యయంతో పూడ్చిన గుంతల రహదారిని కూడా పరిశీలించారు. సమీప ప్రాంతంలోని ప్రజల అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతా సజావుగా ఉందని ప్రజలు కలెక్టర్కు వివరించారు ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రహదారులు భవనాల శాఖ ఉయ్యూరు డిఈఈ బలరాం తదితర అధికారులు పాల్గొన్నారు.

# వాహనాల రిజిస్ట్రేషన్‌లో ప్రజలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయో అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పర్యవేక్షించారు

**మచిలీపట్నం ఫిబ్రవరి 25 (మనం న్యూస్)** : బుధవారం జిల్లా కలెక్టర్ పెనమలూరు మండలం కానూరులోని సంతోష్ నెక్స షోరూంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ షోరూమ్ యజమానితో వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి సేవలు అందుతున్నాయి, ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రవాణా శాఖ కార్యాలయంలో జరిగే రిజిస్ట్రేషన్ లను ప్రస్తుతం వాహన్ సాఫ్ట్వేర్ ద్వారా ఆయా వాహనాల షోరూమ్ లోనే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఆ కొత్త సేవల పనితీరు ఎలా ఉంది ఏ మేరకు ప్రజలకు ఉపయోగ పడుతున్నాయని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల సంతృప్తి స్థాయి ఇంకా మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు ఏమి తీసుకోవాలో షోరూం వారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.



ప్రతి వాహనాల షోరూంలో రిజిస్ట్రేషన్, బీమా, పన్నులు వగైరా చార్జీలు వివరాలను తెలిపే బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని కలెక్టర్ ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావును ఆదేశించారు. తద్వారా ప్రజలు ఏమేమి చార్జీలు ప్రభుత్వం వసూలు చేస్తోంది, తాము ఏమి చెల్లించాలి అనే విషయం పైన సంపూర్ణ అవగాహన కలిగి ఉంటారని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, ఉయ్యూరు ఎంవిఐ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# ఏఐతో భూగర్భ జలాల అంచనాలు!

- ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాల్సిన అవసరముంది..
- డేటాలో కచ్చితత్వంతోనే పటిష్ట నిర్వహణ ప్రణాళికలు..
- ఇన్-గ్రెస్ సాఫ్ట్‌వేర్ తో భూగర్భ జలవనరుల నిర్వహణ ప్రణాళికల అమలు
- భూగర్భ జలాల పరిరక్షణతో పాటు నాణ్యతపైనా ప్రత్యేక దృష్టి..
- వనరుల నిర్వహణ, భవిష్యత్తు అంచనాల కోసం ఇది కీలకం
- భూగర్భ జలాల రంగంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి భేష్
- సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (సీజీడబ్ల్యూబీ) సభ్యులు ఎన్.వరదరాజ్






**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 25 ( మనం న్యూస్)** భూగర్భజల వనరుల అంచనా, సమర్థ నిర్వహణ, వినియోగానికి కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సాంకేతిక పద్ధతులను విస్తృతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (సీజీడబ్ల్యూబీ) సభ్యులు ఎన్.వరదరాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాల రంగంలో అద్భుతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు (సీజీడబ్ల్యూబీ) ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలోని హోటల్ వివాంతాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన భూగర్భ జలాల డేటా, ఆక్విఫర్ (జలధార పొరలు) మ్యాపింగ్ ఫలితాల ప్రచారంపై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యశాలలో 150 మందికి పైగా జిల్లా, రాష్ట్రస్థాయి సమన్వయ శాఖల అధికారులు, భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్-2025, నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ అండ్ మేనేజ్‌మెంట్ ((చీూుఖ×వీ 1.0, 2.0) నివేదికలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సభ్యులు (ఇంజనీరింగ్) ఎన్.వరదరాజ్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, వర్షపాతంలో లోపాలు, అధిక వినియోగం వంటి కారణాలతో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో శాస్త్రీయ ఆధారిత డేటా సేకరణ, విశ్లేషణ అత్యంత అవసరమన్నారు. మనం ఎంత కచ్చితంగా కొలిస్తే, అంచనాలు అంత కచ్చితంగా ఉంటాయని.. అప్పుడు భూగర్భ జలాల నిర్వహణ ప్రణాళిక కూడా మెరుగైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. సాంకేతికత రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో భూగర్భ జల రంగంలో సాంకేతికతను ఉపయోగించుకోవాల్సిన అవసరముందని.. ఏఐ ఆధారిత నమూనాలు ద్వారా భూగర్భ జలాల నిల్వలు, రీఛార్జ్ సామర్థ్యం, వినియోగ ధోరణులు తదితర అంశాలను ముందస్తుగా కచ్చితత్వంతో అంచనా వేయవచ్చని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక నిర్వహణ ప్రణాళికలు రూపొందించుకోవడానికి కూడా ఇది ఉపయోగపకరంగా ఉంటుందన్నారు. "ఇన్-గ్రెస్" సాఫ్ట్‌వేర్ వినియోగం ద్వారా భూగర్భ జల వనరుల నిర్వహణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా ఆటోమేటిక్ వాటర్ లెవల్ మానిటరింగ్‌కు మారుతున్నామని.. డిజిటల్ రికార్డులు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

గతంలో భూగర్భ జలాల వనరుల అంచనా పదేళ్లకోసారి, ఆ తర్వాత ఐదేళ్లకు ఒకసారి, రెండేళ్లకు ఒకసారి చేసేవారు.. కానీ, ఇప్పుడు ఏటా చేస్తున్నారని.. అయితే ఈ డేటా నిర్వహణ, విశ్లేషణ అతిపెద్ద సవాల్ అని.. సాంకేతికత సహాయంతో దీన్ని అధిగమించవచ్చని పేర్కొన్నారు.

**సురక్షితంగా 601 యూనిట్లు:**

నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు 2012లో ప్రారంభమైన నేషనల్ ఆక్విఫర్ మ్యాపింగ్ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 1.46 లక్షల చ.కి.మీ. ప్రాంతంలో మ్యాపింగ్ పూర్తయినట్లు వివరించారు. తాజా గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 679 అసెస్‌మెంట్ యూనిట్ల (మండలాలు)లో 601 యూనిట్లు సురక్షితంగా ఉన్నాయని.. 12 యూనిట్లు అతి వినియోగం కేటగిరీలోనూ, మూడు యూనిట్లు క్రిటికల్ కేటగిరీ, 24 యూనిట్లు సెమీ క్రిటికల్ కేటగిరీలో ఉన్నట్లు వివరించారు. మొత్తంమీద చూస్తే రాష్ట్రంలో భూగర్భ జలాల పరిస్థితి సురక్షితంగా ఉన్నప్పటికీ.. దీర్ఘకాలిక స్థిరత్వానికి అతి వినియోగం, క్రిటికల్, సెమీ క్రిటికల్ కేటగిరీ ప్రాంతాల్లో సంరక్షణపై దృష్టిసారించాల్సిన అవసరముందని నివేదికలు స్పష్టం చేస్తున్నట్లు వివరించారు.

**సంరక్షణతో పాటు నాణ్యతా ముఖ్యం: ఎన్.జ్యోతికుమార్, రీజనల్ డైరెక్టర్, సీజీడబ్ల్యూబీ**

భూగర్భ జలాల పరిమాణంతో పాటు నాణ్యతపైనా ప్రత్యేక దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని.. ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి కాలుష్య సమస్యలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని సీజీడబ్ల్యూబీ రీజనల్ డైరెక్టర్ (ఏపీ అండ్ తెలంగాణ) కేఎన్.జ్యోతికుమార్ అన్నారు. సమృద్ధిగా నాణ్యమైన భూగర్భ జల వనరులను భవిష్యత్ తరాలకు అందించాలంటే ప్రజల్లో అవగాహనతో పాటు కలిసికట్టుగా అడుగులేయాల్సిన అవసరముందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, డేటా ఆధారిత ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలిక నీటి భద్రతను సాధించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భూగర్భ జలాలతో సహా నీటి వనరులు, సాంకేతికతల్లో సవాళ్లతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించి ఆక్విఫర్ మ్యాపింగ్, మేనేజ్‌మెంట్ ప్రణాళికలు, భూగర్భ జలవనరుల అభివృద్ధి, పర్యవేక్షణ నియంత్రణలు, ఫ్రేమ్‌వర్క్‌లపై నిపుణుల ప్రజంటేషన్ భావి ప్రణాళికలకు దోహదం చేస్తాయని వివరించారు.

**గౌరవ సీఎం మార్గనిర్దేశనంతో ముందడుగు: కేఎస్ శాస్త్రి, డైరెక్టర్, ఏపీ గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ డిపార్టుమెంట్**

ఆంధ్రప్రదేశ్ గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ డిపార్టుమెంట్ డైరెక్టర్ కేఎస్ శాస్త్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్రంలో 1,800 కు పైగా పీజియోమీటర్ల సహాయంతో రియల్‌టైమ్ డేటాను సేకరిస్తున్నట్లు తెలిపారు. డేటా సమర్థ వినియోగంతో భూగర్భ జలాల పరిరక్షణ, వినియోగ ప్రణాళికల రూపకల్పనకు కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. డేటా షేరింగ్, డేటా నెట్‌వర్క్ విషయంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ తో కలిసి పనిచేయడం వల్ల మరింత సునిశిత డేటాను పొందడానికి, మరింత సమర్థవంతంగా ప్రణాళికలు అమలుచేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు.

ముగింపు సెషన్‌కు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియా సరెల్లా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రసంగం చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, సుస్థిర వినియోగం, సమర్థ నిర్వహణపై వర్క్‌షాప్‌లో నిపుణుల సూచనలు స్పష్టమైన దిశానిర్దేశం చేశారని.. ఏ ఒక్క వ్యక్తో, ఒక్క విభాగమో కాకుండా సమష్టిగా కృషిచేస్తేనే విలువైన జలసిరులను భావితరాలకు బహుమతిగా అందించగలుగుతామనే ఈ కార్యశాల సందేశం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సీజీడబ్ల్యూబీ (బెంగళూరు) రీజనల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి, సీజీడబ్ల్యూబీ శాస్త్రవేత్తలు డా. పండిత్ మధునూర్, టి.మధు, పి.యాదయ్య, డా. ఎస్ఎస్ విట్టల, రేష్మా పిళ్లై, డా. అనంతరావు, జి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే వ్యూహాత్మక ఖనిజాల నిలయంగా ఏపీ

మొదటి పేజీ తరువాయి

వాల్యూ చైన్ అభివృద్ధి, తయారీ హబ్‌గా ఏపీ కేవలం ఖనిజాల వెలికితీత (జుఞ్‌తీుఖ్ఙ్‌అశీఅ) కే పరిమితం కాకుండా, ప్రాసెసింగ్, తుది ఉత్పత్తుల తయారీ వరకు పూర్తి స్థాయి విలువ ఆధారిత వ్యవస్థను రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సహజ వనరులను వినియోగించి పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా మైనింగ్ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.
రాష్ట్రంలో 16,600 హెక్టార్లలో విస్తరించి ఉన్న 16 రకాల ఖనిజ నిక్షేపాలను గుర్తించామని, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాన్ని 'రేర్ ఎర్త్ ఎలిమెంట్ కారిడార్' అభివృద్ధి కోసం గుర్తించడం గర్వకారణమన్నారు. రాష్ట్ర మైనింగ్, తయారీ రంగాలను బలోపేతం చేసి సంస్కరణలకు ప్రోత్సాహం అందిస్తున్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. బాధ్యతాయుతమైన మైనింగ్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల స్థాపన వంటి అంశాలను సమగ్రంగా కలుపుకుని పూర్తి స్థాయి పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయిలో మైనింగ్ హబ్‌గా నిలబెట్టగలమని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న మాజీ డీఆర్‌డీఓ చైర్మన్, ప్రభుత్వ సలహాదారు డా. జి. సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా టైటానియం, రేర్ ఎర్త్ మాగ్నెట్లకు భారీ డిమాండ్ పెరుగుతోందన్నారు. రక్షణ, అంతరిక్ష, క్షిపణి సాంకేతికత, అధునాతన ఇంజినీరింగ్ రంగాల్లో ఈ పదార్థాల ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా దిగుమతులపై ఆధారపడకుండ దేశం ముందుకు సాగగలదన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా లభించే బీచ్ సాండ్ ఖనిజాలను సాంకేతిక పరిజ్ఞానంతో విలువ పెంచితే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీపడే స్థాయికి చేరుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు కలిసి పనిచేస్తే ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని సతీష్ రెడ్డి అన్నారు.

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (గనులు) ముకేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. దీర్ఘకాలిక ఖనిజ సరఫరా భద్రతతో పాటు పరిశ్రమలకు అనుకూల విధాన వాతావరణాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా వేగవంతమైన అనుమతులు, పారదర్శక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బీచ్ సాండ్ ఖనిజాల వినియోగంలో పర్యావరణ పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక విధాన స్థిరత్వం, స్పష్టమైన మార్గదర్శకాలు అందుబాటులో ఉంటాయని ముఖేష్ కుమార్ మీనా భరోసా ఇచ్చారు.

ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ.. పెట్టుబడిదారులకు ఎంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కులు, పోర్ట్ కనెక్టివిటీ వంటి అంశాలు ఆంధ్ర ప్రదేశ్ కు ఉన్న బలాలని చెప్పారు. వేగవంతమైన నిర్ణయాలతో పరిశ్రమలు త్వరగా స్థాపన దశకు చేరుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరిశ్రమల వాతావరణాన్ని రాష్ట్రంలో ఏర్పరచేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలోకి ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గుర్తించిన బీచ్ సాండ్ ఖనిజ నిల్వలు పరిశ్రమలకు దీర్ఘకాలిక ముడి సరుకు భద్రతను అందిస్తాయని తెలిపారు. శాస్త్రీయ తవ్వకాలు, సమర్థవంతమైన ఖనిజ ఉత్పత్తులను వేరు చేసే యూనిట్లు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ముడి ఖనిజాల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వరకు ఏపీఎండీసీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

కేంద్ర క్రిటికల్ మినరల్స్ మిషన్ డైరెక్టర్ అనీష్ పాండే



వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ... వ్యూహాత్మక ఖనిజాల కోసం ?7,280 కోట్ల కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు చేశామన్నారు. ప్రస్తుతం ఐఆర్ఈఎల్ మాత్రమే ప్రధాన సరఫరాదారుగా ఉందని, అయితే డిమాండ్‌కు అనుగుణంగా ఏపీఎండీసీ వంటి మరిన్ని సంస్థలు ఈ రంగంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రస్తుతం గ్రాఫైట్, టైటానియం, జిర్కోనియం వంటి ఖనిజాల ఉత్పత్తి జరుగుతోందని, రాబోయే సంవత్సరాల్లో లిథియం డిమాండ్ 6 నుండి 8 రెట్లు, కోబాల్ట్ డిమాండ్ 3నుండి 5 రెట్లు పెరుగుతుందని అంచనా ఉందన్నారు. ఎంఎండీఆర్ చట్ట సవరణ ద్వారా భారతీయ కంపెనీలు విదేశాలలో కూడా ఖనిజ అన్వేషణ చేసేందుకు మార్గం సుగమమైందన్నారు. దీనిలో భాగంగా అర్జెంటీనా, ఆస్ట్రేలియాతో ఇందుకోసం ఒప్పందాలు జరిగాయన్నారు. అక్టోబర్ 2025లో ?1,500 కోట్లతో రీసైక్లింగ్ ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించామని, దీని ద్వారా ఏడాదికి 2.7 లక్షల టన్నుల వ్యర్థాలను రీసైకిల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశీయ తయారీని ప్రోత్సహించడానికి క్రిటికల్ మినరల్ ప్రాసెసింగ్‌కు అవసరమైన యంత్రాల దిగుమతిపై కస్టమ్స్ డ్యూటీని రద్దు చేశామన్నారు. జీఎస్ఐ, ఇతర సంస్థల ద్వారా ఇప్పటికే 1,000 మందికి పైగా శిక్షణ ఇచ్చామన్నారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ డబ్ల్యూ.బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఖనిజ అన్వేషణ విస్తరణతో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. బాధ్యతాయుత తవ్వకాలతో పాటు పారదర్శకతను పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు.

వర్క్ షాప్‌లో నిపుణుల ప్యానల్ చర్చలు, సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు ఆకర్షించి ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను అమలు చేయనుంది. కార్యక్రమంలో జాతీయ స్థాయి శాస్త్రవేత్తలు, ఎమ్ఎస్ఎమ్ఈ పారిశ్రామికవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదితరలు పాల్గొన్నారు.





# ఫిబ్రవరి 25 నుండి మార్చి 22 వరకు చేనేత హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన

**విజయవాడ సెంట్రల్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్):** బుధవారం ఫుడ్ జంక్షన్, బి ఆర్ టి ఎస్ రోడ్ వద్దనున్న ఘంటసాల సంగీత కళాశాల ప్రాంగణంలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 22 వరకు నిర్వహించనున్న భావనాఋషి చేనేత హస్తకళా కార్మిక సేవాసమితి ఆధ్వర్యంలోని చేనేత హస్తకళా ప్రదర్శనను ఘనంగా ప్రారంభించారు..
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా:- ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు....
ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ :-సెంట్రల్ 0 చేనేత కళాకారులకు ప్రోత్సాహం కల్పించేలా ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమని, ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్ ఈసారి మరింత విస్తృత స్థాయిలో నిర్వహించబడుతోందని, ప్రభుత్వ అనుమతులతో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల నుండి మాస్టర్ వీవర్స్, చేనేత కళాకారులు పాల్గొని తమ ఉత్పత్తులను నేరుగా ప్రజలకు విక్రయించుకునే అవకాశం కల్పించబడిందని... ముఖ్యంగా మంగళగిరి, పోచంపల్లి వంటి ప్రసిద్ధ హ్యాండ్‌లూమ్ చీరలు, వివిధ రాష్ట్రాల కాటన్ వస్త్రాలు, హస్తకళా వస్తువులు, గృహ అలంకరణ ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం విశేషమన్నారు, మధ్యవర్తులు లేకుండా నేరుగా కళాకారుల నుంచే అమ్మకాలు జరగడం వల్ల కళాకారులకు పూర్తి లాభం చేకూరుతుందని, వినియోగదారులకు నాణ్యమైన వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయని...ధరల పరంగా మాత్రమే కాకుండా నాణ్యత పరంగా కూడా ఈ ప్రదర్శన విశిష్ట స్థాయిలో ఉందని, ఇతర రాష్ట్రాల ప్రత్యేక ఉత్పత్తులను ఒకే వేదికపై చూసే అరుదైన అవకాశం ప్రజలకు లభిస్తోందన్నారు, చేనేత రంగం భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ రంగాన్ని కాపాడటం, అభివృద్ధి చేయటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం తరఫున చేనేత కళాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో:-నిర్వాహకులు బట్టు సురేష్, ఆందే శ్రీనివాస్, సంతోష్, అంకారావు పాల్గొన్నారు...

# రాష్ట్రప్రజలందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలి

**రాయనపాడులో శ్రీ సోమేశ్వర స్వామి వారి శివ మందిరంలో విగ్రహ ప్రతిష్ఠ హోత్సవం**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్...ఆలయంలో ప్రత్యేక పూజలు**

**విజయవాడ రూరల్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** రాయనపాడు: రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుడి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రసరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో చెరువు వద్ద నిర్మించిన శ్రీ సోమేశ్వర స్వామి వారి శివాలయంలో బుధవారం నిర్వహించిన శివలింగం, నందీశ్వరుడు, గణపతి, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అర్చకులు వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో ఎంపీ కేశినేని శివనాథ్‌కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన స్వామివారిని దర్శించుకుని రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలను అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో సానుకూల భావాలను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు భక్తి, ఐక్యతకు ప్రతీకలని ఎంపీ పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాయనపాడు సర్పంచ్ కాటంనేని పూర్ణ, రాయనపాడు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శీలంనేని సాంబశివరావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు గూడపాటి పద్మ శేఖర్,జనసేన మైలవరం ఇన్చార్జ్ అక్కల గాంధీ, గొల్లపూడి గ్రామ టిడిపి ప్రెసిడెంట్ నూతలపాటి నారద లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పోయిన మొబైల్ ఫోన్ల రికవరీలో మరో ముందడుగు

**CEx= సేవలతో 122 మొబైల్ ఫోన్లు తిరిగి భాధితులకు అందజేసిన సైబర్ క్రైమ్ డి.సి.పి. కృష్ణప్రసన్న ఇప్పటి వరకు మొత్తం 2589 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు**

**విజయవాడ క్రైమ్ ఫిబ్రవరి 25 (మనం న్యూస్) :** పోయిన ఫోన్లను తిరిగిపొందటంతో సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన భాదితులు ఎన్టీఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు . ఆదేశాల మేరకు, పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను జజు×= సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్ సేవల ద్వారా రికవరీ చేసి బాధితులకు తిరిగి అందజేయడం నిరంతర ప్రాధాన్యతగా కొనసాగుతోంది. ఈ నేపధ్యంలో సైబర్ క్రైమ్ డి.సి.పి. కృష్ణ ప్రసన్న . ఆద్వర్యంలో పోలీసు కమాండ్ కంట్రోల్ నందు రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న భాదితులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ వారి వారి మొబైల్ ఫోన్లను వారికి అంధించడం జరిగింది. ఇప్పటి వరకు 6 విడతల్లో మొత్తం 2467 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వగా, ఈ రోజు 7వ విడతలో సుమారు 18 లక్షల రూపాయల విలువైన 122 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. తద్వారా మొత్తం రికవరీ చేసి తిరిగి ఇచ్చిన మొబైల్ ఫోన్ల సంఖ్య 2589 కు చేరుకుంది. ఈ నేపద్యంలో సదరు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందిన బాధితులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్.ఆర్.జిల్లా పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మీ ఆస్తి రక్షణ, మీ భద్రత మా బాధ్యత. మొబైల్ పోయిన వెంటనే జజు×= సేవలను వినియోగించండి. సైబర్ మోసాలకు గురైనపుడు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారమివ్వండి. మీ సమయానికిచ్చిన ఫిర్యాదు మీ ఆస్తి పునరుద్ధరణను వేగవంతం చేస్తుంది."లి




ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డి.సి.పి. కృష్ణప్రసన్న సైబర్ క్రైమ్ ఏ.సి.పి. బి. రాజ శేఖర్ , ఇన్స్పెక్టర్లు శ్రీ దుర్గా ప్రసాద్ , శ్రీనుశ్రీనివాస్ , సైబర్ క్రైమ్ సిబ్బంది మరియు మొబైల్ ఫోన్లను తిరిగిపోందిన బాధితులు పాల్గొన్నారు.